తారాబలం-చంద్రబలం

1954 మే 30 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 5 వ తేదీ శనివారంవరకు

గమనిక: పుష్యమి లో సూర్యుడు; మిథునంలో బుధ, గురు, శుక్ర, కేతువులు; తులలో శని; ధనుస్సులో రవి రాహువులు; వృశ్చికం చేత, వృషభ, మిథున, కర్కాటక కాలంలో.

• • •

అంగారకుడు 1, 2, 3 తేదీలలో కొద్దిగా తగ్గే సూచన ఉన్నవి.

• • •

పేరుకనగ వస్తులు నూనె పరులు. 3 వ తేదీ తరువాత పెరుగుతవి

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం డబ్బు యిబ్బంది లోగడకన్నా ఎక్కువగా వుంటుంది రాబడికి దారి కనబడదు కాని, ఖర్చులు అధికంగా వచ్చి పడతవి. దీనికి తగిన పట్టుగా కుటుంబంలో అశాంతి ఎక్కువ అవుతుంది. పని నెరవేరని ప్రయాణాలు ఎక్కువ అవుతవి మీకు మీ దేహారోగ్య, రక్షణ విషయమై ఎక్కువ శ్రద్ధ చూపవలసివుంటుంది. వృత్తి వ్యాపారాలలో ఎంతో శ్రమతో చేసిన మార్పు ప్రయత్నాలవల్ల ప్రారంభంలో కొంత ఉద్యోగం వుండేటట్లు కనబడినా చివరకు నష్ట కష్టాలకు దారితీయడం జరుగుతుంది. స్థిరాస్తి సంబంధమైన లావాదేవీలలో కొంత అనుకూలత కనబడుతుంది కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. విద్యార్థులకు అనుకూలకాలం. 3, 4, 5 తేదీలలో శుభ కార్యాల నిమిత్తం ఖర్చులు; అనారోగ్యం.

వృషభం : [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]

వ్యాపార, వృత్తులలో ఈ వారం అంత సంతృప్తికరంగా వుండదు. చిక్కులు, పేచీలు తల ఎత్తుతవి. వ్యవహార సంబంధమైన చిక్కులు కూడా కొన్ని వచ్చివచ్చుతవి. కీడులో మేలన్నట్లుగా, ఈ అన్ని చిక్కులలో కూడా డబ్బునుగురించి బాధపడవలసిన అవసరంరాదు. ఒక ఆప్తుడు ధనసహాయం, మైత్రి సహాయంచేస్తాడు. అందువల్ల మనస్సుకు ధైర్యం చెడదు. వారం చివరరోజులలో పెద్ద కార్యాలు నెరవేరుతవి ప్రయాణ సందర్భాలలో ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా చూచుకోండి. స్థిరాస్తి విషయంలో లోగడవచ్చిన చిక్కులు తొలగిపోతవి. లాభదాయకమైన మార్పులు కనబడుతవి. సంతానంవల్ల మనశ్శాంతి. సంతోషం లభిస్తవి శుభకార్యాలు నెరవేరుతవి విద్యార్థులకు చాలా అనుకూలకాలం 1, 2, 3 తేదీలలో ధనలాభం; జయం; ప్రయాణాలు.

మిథునం : [మృగశిర, 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3. పా.]

అనేక విధాల యోగదాయకమైన కాలంగా కనబడుతుంది. లోగడ వచ్చివడిన చిక్కులు మూలంగా మీరు కుంగిపోగలరని అందరూ అనుకొంటూ వున్న సందర్భంలో దైవ వహాయం లభించడంవల్ల అన్ని చిక్కులను తొలగించుకొని, నిలబడి, మీ వ్యవహారాలను జయప్రదంగా సాగించగలగడం చూచి, మీ శత్రువులు కూడా మీ ఆధిక్యాన్ని మెచ్చుకొంటారు. పదిమందిపైన మాట చెల్లుబడి కలగడమే అవుతుంది. స్థిరాస్తి వృద్ధిచేయ గలుగుతారు. వృత్తి వ్యాపారాలలో ధన, గౌరవ వృద్ధి ప్రదమైన మార్పులు—విశేషం శ్రమ అవసరం లేకుండా—వస్తవి. కుటుంబంలోని అప్తుల ఆరోగ్యం విషయమై ఎక్కువ శ్రద్ధ చూపవలసి వుంటుంది. స్త్రీ సుఖప్రాప్తి గురించి వ్యవహారాలు తల యెత్తేటట్లు తోచినా పూజవల్ల శుభం కలుగుతుంది. విద్యార్థులకు అనుకూల కాలమే 3, 4, 5 తేదీలలో డబ్బు రాబడి; పుణ్య శుభ కార్యాలు; ప్రయాణాలు

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

గాలిపాటు ఎక్కువ అనుకూలంగా కనబడదు. ఏ ప్రయత్నం చేతబట్టినా, మనస్సుకు అశాంతి, నష్టం ఎదురౌతవి. సులభంగా సాగిపోవలసిన పనులను గురించి, ఈ వారం ఎంతో శ్రమ పడవలసి వస్తుంది. అయినా కూడా, ఫలితం అనుకూలంగా వుంటుందని ఆశించడానికి అవకాశాలు తక్కువ. వ్యాపార, వుద్యోగాలలో లేని పోని చికాకులు ఏర్పడుతవి; ప్రతి క్షణమూ ఆప్తుల ధైర్యం నూరిపోయకపోతే నీలబడిగలగడం కష్ట మవివిస్తుంది స్థిరాస్తి సంబంధమైన చిక్కు వ్యవహారాలు ఒక కొద్దిగా యానికి రాగల సూచనలు కనబడుతవి; అంతే ఆరోగ్యం సరిగా వుండదు. డబ్బు యిబ్బంది ఎక్కువ పిల్లల క్షేమ రోగ్య సమస్యలు దాపిస్తవి. సాహస కార్యాలకు అనుకూల కాలం కాదు విద్యార్థులకు అనుకూలత కనబడదు. 31, 1, 2 తేదీలలో శుభవార్తలు; పెద్ద ఖర్చులు; ప్రయాణాలకు ఆటంకాలు

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

గత వారం కన్నా ఈ వారం కొంత ప్రోత్సాహకరంగా కనబడుతుంది. కొందరితో వ్యవహారాలను గోటి మీద కెత్తి పని చేయగలుగుతారు. మనస్సుకు మాటి ఆలోచనలు, పనులు నెరవేరే దారా కూర్చోకూడదనే ఎట్టు దల వస్తవి; అందువల్ల ఏ సందర్భంలోగూ భయం సందేహం రావు వ్యాపార వుద్యోగాలలో కొద్ది రోజులలో రాగల మంచి మార్పులకు ఆరంభ సూచనలు ఇప్పుడే కనబడతవి గౌరవం పెరుగుతుంది; హోదా పెరుగుతుంది వ్యవహార రంగంలో జయప్రదంగా వుంటుంది పెద్ద దూరప్రయాణాలు చేయడం జరుగుతుంది. డబ్బు చిక్కులు కూడా పుండువి పిల్లల శుభకార్యాలు అనుకూలతకు వస్తవి విద్యార్థులకు జయప్రదమైన కాలం 3 4 5 తేదీలలో దొంగల వల్ల చిక్కులు త్రిప్పుట, నష్ట గౌరవం.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా హస్త చిత్త, 1, 2 పా.]

ధన, గౌరవాలు సమృద్ధిగా లభిస్తవి చేపట్టిన ప్రతి ప్రయత్నంలోను - యితరుల కోసం గాని, మీ కోసం గాని—జయం లభించగల సూచనలు కనబడుతవి. అయితే శాంతి, సౌఖ్యాలు కనబడవు పిల్లల ఆరోగ్య, క్షేమాలు మనసుకు చికాకు పెట్టుతవి. అయితే, దైవానుగ్రహం వల్ల అనుకారం ఏమీ వుండదు. ఉద్యోగ వ్యాపారాలలో వృద్ధికి దారితీయగల మార్పులు వస్తవి ఈ సందర్భంలో ఆప్తులు తగినంత సాయంచేస్తారు కోర్టు కచేరీ వ్యవహారాలలో గెలుపు రాగల అవకాశాలున్నవి వారం రెండవ భాగంలో అతి ముఖ్యమైన ప్రయాణం ఒకటి జయప్రదంగా నెరవేరుతుంది శుభ కార్యాలు అనుకూలమయి రాగల అవకాశాలు తక్కువ. స్థిరాస్తి లావాదేవీలలో గెలుపుకు దారి ఏర్పడుతుంది. విద్యార్థులకు అంత అనుకూలం కాదు 2, 3, 4 తేదీలలో పుణ్య ప్రయాణాలు; భాగ్యవృద్ధి; వాహన, ఆభరణాల అందిం.

తుల : [చిత్త 3 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా]

గతవారం కన్నా ఈ వారం కొలాలవరకు ప్రశాంతంగాను, సంతోష పూరితంగాను వుంటుంది. లోగడ కొన్ని నెలల నుంచీ వుంటున్న డబ్బు యిబ్బందులు, వ్యవహారపు చిక్కులు ఈ వారం తగ్గుతవి. వారం మధ్యకాలంలో అనుకోకుండా దూరపు ప్రయాణమొకటి చేయవలసి వస్తుంది దానివల్ల శుభ, సంతోషకార్య అనుకూలత కలుగుతుంది. ఆరోగ్యం విషయమై మాత్రం మిక్కిలి జాగ్రత్తగా మెలగండి. డబ్బు వ్యవహారాలలోను, వాద వివాదాలలోను మిక్కిలి జాగ్రత్త అవసరం. అధికారులవల్ల అనుకూల పరిణామం పొందడానికి ఆలస్యం జరుగుతుంది. పౌర్ణమి వంటి పరివారం వారికి కావడం, వారివల్ల సహాయం జరగడం సంభవిస్తుంది. వృత్తి, వుద్యోగాలలో ఈ వారం ప్రోత్సాహకరంగా వుంటుంది విద్యార్థులకు శుభకాలం. 1, 2, 3 తేదీలలో శుభవార్తలు, ప్రయాణాలు; ఆస్తి లాభం.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం కొంతవరకు అనుకూలంగా గడుస్తుంది; కాని, ఆలస్యం మీద జయం లభిస్తుంది. డబ్బు యిబ్బందులు కొంత పరిష్కారమవుతవి ఖర్చులు అధికం. ఖర్చు అధికంగా అనుకున్నట్లు పెద్ద ఖర్చు అవుతుంది అదివారంలోపలే పుండే కొందరు ఘోరపరిస్థితులు కలుగుతవి. తరిగి వారే అనుకూలంగా మారి నష్టపోయేటట్లౌతారు. ఆరోగ్యంవిషయం కొంత జాగ్రత్తగా వుంటారు. ఇతరుల చేతినుంచి రావలసిన డబ్బును రాబట్టడానికి ఆలస్యమవుతుంది. వ్యవహారాలలో పెద్ద చిక్కులు తొలగిపోగలవని అందరూ అనుకొంటూ వున్న సందర్భంలో దైవ వహాయం లభించడంవల్ల అన్ని చిక్కులను తొలగించుకొని, నిలబడి, మీ వ్యవహారాలను జయప్రదంగా సాగించగలగడం చూచి, మీ శత్రువులు కూడా మీ ఆధిక్యాన్ని మెచ్చుకొంటారు. పదిమందిపైన మాట చెల్లుబడి కలగడమే అవుతుంది. స్థిరాస్తి వృద్ధిచేయ గలుగుతారు. వృత్తి వ్యాపారాలలో ధన, గౌరవ వృద్ధి ప్రదమైన మార్పులు—విశేషం శ్రమ అవసరం లేకుండా—వస్తవి. కుటుంబంలోని అప్తుల ఆరోగ్యం విషయమై ఎక్కువ శ్రద్ధ చూపవలసి వుంటుంది. స్త్రీ సుఖప్రాప్తి గురించి వ్యవహారాలు తల యెత్తేటట్లు తోచినా పూజవల్ల శుభం కలుగుతుంది. విద్యార్థులకు అనుకూల కాలమే 3, 4, 5 తేదీలలో డబ్బు రాబడి; పుణ్య శుభ కార్యాలు; ప్రయాణాలు

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1వ. పా.]

చేతిలోకి అందివచ్చినట్లు కనబడే ప్రతి పని లోను కావలసినంత ఆలస్యం జరుగుతుంది



ఆప్తుల చేత నుంచి రావలసిన డబ్బు ఎలా వసూలు అవుతుందో అనే విధంగా ఆందోళన కలుగుతుంది. శుభకార్యాలు ప్రయత్న సందర్భంలో విఘాతాలు యేర్పడి, పనులు నెరవేరకుండా మొండియగుతవి. మాట విలువలో వ్యవహారాలను దాటావరకు లాభకరంగా సాధించుకొనగలుగుతారు. వృత్తి, వుద్యోగాలలో అతిదగ్గర రోజులలో వృద్ధియుతమైన మార్పులు వచ్చే సూచనలు తెలుస్తువి. ఈ సందర్భంలో మీతోటివారు ప్రముఖుల సహాయం చేయగలవారు దొరుకుతారు. పిల్లల మూలంగా సంతోషం లభించుతుంది అయితే కుటుంబంలోని మరొక ఆప్తుల క్షేమారోగ్యాల విషయంలో కొంత అశాంతి కనబడుతుంది. విద్యార్థులకు అలసట్టం మీద విజయమంతంగా వుంటుంది. 3, 4, 5 తేదీలలో త్రిప్పుట; వ్యవహారాలలో అనుకూల వార్తలు.

మకరం : ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం. [శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఆనారోగ్యపు యిబ్బందులకుతోడు, డబ్బు యిబ్బందులు కూడా కొన్ని ఏర్పడుతవి ఈ సమయంలో మీకు మీ స్వశక్తిపైన ఆధారపడి ధైర్యోత్సాహాలతో వచ్చిన చిక్కులను నష్టపాటు చేసుకొని ముందుకు అడుగువేయవలసివుంటుంది



బంధుమిత్రుల సహాయాన్ని యెదురుచూడడానికి అవకాశంలేదు అగ్ని ఆయుధాలు—వీటివల్ల దేహాదారులు ఏర్పడగల సూచనలు యున్నవి. కాబట్టి జాగ్రత్తగా వుండండి వృత్తి, వ్యాపారాలలో వారం ప్రారంభంలో కొన్ని చిక్కులు ఏర్పడి, వారం రెండవభాగంలో అయిదందులు తొలగిపోతవి. గౌరవం పెరుగుతుంది. పిల్లల శుభ సంతోషకార్యాలు అందివస్తువి వ్యవహారరంగంలో కూడా అనుకూలత కనబడుతుంది విద్యార్థులకు సాధారణ అనుకూలకాలం 2, 3, 4 తేదీలలో తగినంత; ధన లాభ సూచనలు.

కుంభం : [ధనిష్ఠ 1, 2 పా. శతభిషం, పూ భా. 3 వ పా.]

గతవారంకన్నా ఈ వారం కొంత శుభదాయకంగా కనబడుతుంది. ముఖ్యంగా ఈ సమయంలో పచ్చి పదే ఖర్చులను భరించడానికి అనువైన డబ్బు రాబడి కూడా వుంటుంది. అందువల్లనే ఏ సందర్భంలోనూ వెలితిపడకుండా కాలం హాయిగా గడవవేయగలుగుతారు పిల్లల మూలంగా సంతోష సౌకర్యాలు లభిస్తవి వృత్తి, వ్యాపారాలలో ధన గౌరవాలు పెరిగే సూచన లున్నవి స్థిరాస్తి, విలువగల నగలు మొదలుగునవి వృద్ధి చేసుకొనగలుగుతారు వారం ఆరంభపరోజులలో మనశ్శాంతిని కలిగించి సహాయంచేయగల గొప్ప మిత్రులు లభిస్తారు. కోర్టు వ్యవహారాలలో యివ్వడం ఒక తీర్పు ఏదీ రాకపోయినా, కొద్దిరోజుల తరువాత అనుకూలత జరుగుతుంది. 31, 1 తేదీలలో అధికారులవల్ల అనుకూలత; ప్రయాణాలు.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

వృత్తి, వుద్యోగాలలో లాభకరమైన మంచి మార్పులు వస్తవి. గ్రహబలం అనుకూలతవల్ల యింట్లో, బయటా, నగలు సంపాదించుకొనగలుగుతారు. వృత్తి, వ్యాపారాల్లో స్థిమితం, ఆదాయపు పెరుగుదల వస్తవి. పిల్లల శుభ, సంతోషకార్యాలు సుఖంగా నెరవేరుతవి గౌరవంతోసం యితరుల వ్యాపారాలలో ప్రవేశించడంవల్ల శ్రమ, అసంతృప్తికరమైన డబ్బు ఖర్చులు భరించవలసివస్తుంది కోర్టు వ్యవహారాలలో యీ వారం కూడా అనుకూలంగా వుంటుంది ఒక ఇంటివుయొక్క యిబ్బందులను తప్పించడం జరుగుతుంది త్రిప్పట ఎక్కువ ఆరోగ్యం బాగానే వుంటుంది కాని, విషప్రాణులవల్ల, ముఖ్యంగా పాము కాటువల్ల కొన్ని చిక్కులు వస్తవి విద్యార్థులకు అనుకూలకాలం 2 3, 4 తేదీలలో డబ్బు రాబడి శుభకార్యాలలో ప్రవేశించడం, గొప్పవారి మైత్రి

రూపవాణి

దేశంలో ముడిఫిల్ము ఉత్పత్తికి, ప్రాజెక్టరుల నిర్మాణానికి కృషి

మిస్టర్ ఎల్. ఎస్. హెచ్. రాక్ సూచనలు

"ఇరవై దేశాల నుంచి ప్రస్తుతం మనం దిగుమతి చేసుకొంటున్న ముడిఫిల్ము ను దేశంలోనే ఉత్పత్తిచేసుకొనడానికి ఒక ఫ్యాక్టరీ నెలకొల్పడం పట్ల ఇండియా ప్రభుత్వం శ్రద్ధాసక్తులు చూపడం ముదావహం. ప్రొజెక్టరులను కూడా దేశంలోనే ఉత్పత్తి చెయ్యాలన్న పిలిం ఎంక్వయిరీ కమిటీ సూచనను ప్రభుత్వం ఆమోదించడం కూడా సంతోషించదగ్గదే.

"ముడి ఫిల్ము ఉత్పత్తికి గల అవకాశాలు కొన్ని సంవత్సరాలుగా పరిశీలించబడుతూనే వున్నవి. ప్రొజెక్టరుల నిర్మాణానికి గాని, ముడి ఫిల్ము ఉత్పత్తికి గాని ఏ ప్రయత్నాలనైన ఆచరణలో పెట్టడానికి ముందు అవి ఆర్థికంగా ఎంతవరకు ఉపయుక్తం కాగలవో పరిశీలించడం అవసరం.

"కొత్త సినిమా థియేటర్ల నిర్మాణానికి దేశంలో అవసరం వున్నప్పటికీ, ప్రభుత్వం అనుమతించక పోవడం వల్ల ప్రొజెక్టర్లకు మార్కెట్ పరిమితంగా మాత్రమే కలదని చెప్పవచ్చు. మార్కెట్ పరిమితంగా వున్న పరిస్థితిలో, ప్రొజెక్టరులనిర్మాణంలో విదేశాల సాంకేతికంగా సాధించిన విజయాల దృష్ట్యా అట్టి ప్రయత్నాలు ఒక క్రమవిధానంలో నిర్దిష్ట ప్రణాళికలను సిద్ధం చేసుకొన్నమీదటనే కొనసాగించడం అవసరం"

ఈ విషయాన్ని గురించే గత శుక్రవారం నాడు బొంబాయిలో సినిమాటోగ్రాఫిక్ ఇంస్ట్రక్షన్ అసోసియేషన్ వారిచే నిర్వహించబడిన సంవత్సరం ఆ సంస్థ అధ్యక్షులవారు-మిస్టర్ ఎల్ ఎస్ హెచ్ రాక్ చేసిన సూచనలు గమనించదగ్గవి.

ఆ సమావేశంలో మిస్టర్ రాక్ ఈ విధంగా అన్నారు:

"దేశంలో యిప్పుడున్న సినిమా థియేటర్ల సంఖ్య 3,000. కనీసం 10,000 సినిమా థియేటర్లన్నా వచ్చే అయిదు సంవత్సరాల లోను నిర్మిస్తే ప్రజలకు అని మరింతగా అందుబాటులో వుంటాయి ఇప్పటికీ సినిమా సౌకర్యం లేని గ్రామాలు, పట్టణాలు అనేకం వున్నాయి. మారింగ్ సినిమాల ద్వారానాని, కొత్త తియేటర్ల నిర్మాణం ద్వారానాని ప్రజలకు సినిమా అన్న మరింత సౌకర్యంగా అందుబాటులో వుంటాయి. ఇప్పటికీ సినిమా సౌకర్యం లేని గ్రామాలు, పట్టణాలు అనేకం వున్నాయి. మారింగ్ సినిమాల ద్వారానాని, కొత్త తియేటర్ల నిర్మాణం ద్వారానాని ప్రజలకు సినిమా అన్న సౌకర్యాన్ని దేశ విస్తృతంగా సమకూర్చడం ముందు ప్రజలకు, తదుపరి పరిశ్రమకు, ప్రభుత్వానికి కూడా మేలు కలిగించవగలదు

"ఒకరాష్ట్రం మరొక రాష్ట్రంలో సాగించే వాణిజ్యం సందర్శంగా విధించబడుతున్న అమ్మకంపన్ను తగ్గింపు విషయంలో కూడా ప్రభుత్వం తగు సౌకర్యాలను కలిగించడం పిల్ల పరిశ్రమ సాఫీగా కొనసాగగలదు."

—రాధాకృష్ణన్

చిత్రజగతి

బొంబాయి సిటీ ప్రొడక్షన్స్ లిమిటెడ్ వారి "షాబాబ్" విడుదల చెయ్యబడింది ఈ చిత్రంలో భారత్‌భూషణ్, వాణి, బిరిజ్ ప్రసాది నూతన్, యశోధర ఎట్టూ- మున్నగువారు నటించారు.

• • •

శశిధర్, శేఖర్‌లతో బొంబాయి శ్రీ చిత్ర శాలవారు "చోరీ" చిత్రం తయారు చేస్తున్నారు.

• • •

బొంబాయి నవశకానికేతన్‌వారు నిర్మిస్తున్న "ఇందిర, ఇందిర, ఇందిరా" కిషోర్ కుమార్, నూతన్, మోతీలాల్ - మున్నగువారితో తయారుచేసిన హాస్యచిత్రం విడుదలకు సిద్ధంగా వుంది.

నేపాల్‌కు ఇండియా సద్భావ సంఘం

బరోడా, మే 28.—నేడిక్కడికి రానున్న ఇండియా వాలీబాలు సద్భావ సంఘంవల్ల సరసనగా ప్రదర్శనాలు జరుపుడానికి ఇప్పటికే సిద్ధాంత సంఘాలు ధారవిస్తున్న ప్రదర్శనాలు జరుపుతున్నాయి "నేపాలీ సంగీతం పాడిన్ నెహ్రూ ఇండియా వాలీబాలు" అనే పేరుతో సద్భావ సంఘం: "ఇండియా సామాజ్యవాదం నశించాలనే"; అనే వినాదాలతో ప్రదర్శనం ప్రారంభించారు.

దీనికితోడు నేపాలీ కాంగ్రెస్‌వారు అత్యధికంగా ఇండియా వాలీబాలు సంఘానికి ఘన స్వాగతం జరుపనున్నారు.

పలుకుబడి

"కనకమేడల"

రాఘవయ్య వేకువజామునే లేచి తన పొలం వైపునకు బయల్దేరాడు కిరుచెట్టులు రాయిమీద ఇంకా చీకటి పోలేదు బాగాంటే కర్ర ఊతగానేసుకుని చుట్ట కాల్చుకుంటూ సాగిపోతున్న రాఘవయ్యని చూసి, "పరోయి! ఇంత పొద్దరాళే పోటుంటావ్" అన్నాడు మానయ్యగారి రామయ్య. "ఆ! ఏం లేదు. పొద్దారి సేత్తాంలెగా బరి పొలం గట్రా చూసి వద్దా" అని అంటూ ముందుకు సాగాడు రాఘవయ్య రామయ్య, కిరుచెట్టుల మోత వినబడేంతవరకు అలాగే నిలబడిచూసి, ఇక తమ పొలానికి పోవాల్సిన అవసరాన్ని గురించి ఆలోచించుకుంటూ ఇంట్లోకి నడిచాడు నెమ్మదిగా.

భూషయ్యగారి రామయ్య, రాఘవయ్య ప్రాణమిత్రులు ఇద్దరూ చిన్నప్పుడు కలిసి ఏదో తరగతి దాకా చదువుకున్నారు ఏ పని జరగాల్సొచ్చినా ఇద్దరూ కలిసి ఆలోచించి చేస్తుంటారు ఊళ్ళో.

రామయ్య హెచ్చాన్ని పిలిచాడు: "ఒనేవ్! కాస్త చెంబుతో నీళ్లూ తెగ్రా ఇనియ్యే. అట్టెల్లా స్తాను"అన్నాడు చిగ్గరగా రామయ్య. ఉదయం లేవగానే చెంబుతో నీళ్లు తీసుకుని పొలందాకా వెళ్ళి చుట్టూ ఒకసారి తిరిగి కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత ఇంటికి తిరిగి రావడం రామయ్యకు అలవాటు.

"అప్పుడే ఏ మొచ్చిందండీ! నుక్కలన్నా పోలేదు," అన్నది రామయ్య పెళ్లాం సూరమ్మ నిద్దర బద్దకంతో. "ఏందేవ్! సూడకుండానే మాటాడేత్తుండావ్. బయటికొచ్చి సూడు పొద్దొడి సేత్తేను" అన్నాడు రామయ్య.

ముక్కుతూ మూలుగుతూ లేచి సూరమ్మ చెంబుతో నీళ్లు తెచ్చిచ్చింది. 'కిర్రో' అన్నాడు రామయ్య. కిరకూడా వచ్చేసింది వెంటనే "మరి చెప్పులెయ్యే! రోజూ చెప్పాలంటేసి" అన్నాడు రామయ్య. "అయ్యబ్బ చెప్పులు కూడా నేనే ఇయ్యాలి ఎక్కడ తగిలిత్తామో," అని విసుక్కుంటూ సూరమ్మ. బోయ్, నువ్వెప్పుడూ అంతే!" అంటూ రామయ్య ఆరుగు దగ్గరిడిసిన చెప్పులు కాస్తా తొడుక్కున్నాడు.

రామయ్య చెప్పులు కిరుచెప్పులు కావు. రెండడుగులు ముందుకేసేసరికి రామయ్యకి రాఘవయ్య నోట్లో ఉన్న చుట్ట జ్ఞాపకానికొచ్చింది "ఒనేవ్ పొగాకు కత్తిపే" అన్నాడు రామయ్య వెనక్కి తిరిగి. గుర్తొచ్చింది, తగలత్తి పొగాకు" అంటూ సూరమ్మ పొగాకుకట్ట తెచ్చి రామయ్యముందు పడేసింది, రామయ్య పొగాకు తునక తీసుకుని చుట్టచుట్టేసి కట్ట ఇంట్లో పారేస్తూ, "ఎళ్ళొత్తానే" అంటూ ముందుకు నడిచాడు

రామయ్యనోట్లో చుట్టయితే పెట్టుకున్నాడు కాని దాన్ని వెలిగించలేదు. జేబుల్లో కొచ్చి ఎవరిదగ్గరన్నా చుట్ట ముట్టించుకోడం అతనికి రోజూ ఉన్న అలవాటు.

ఎటూ జేబుల్లో ఒక్కరూపాయి లేదు అనుకుంటూ ఇంకా కొంచెం ముందుకు నడిచాడు. ఏజాని కింకా పొద్దొడవలా, దాన్ని బెదరేశా" అంటూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నాడు రామయ్య.

రామయ్య ఒక్క సారిగా కంగారువడ్డాడు ఎదురుగా ఎవరో ఎరుగెత్తుకుంటూ వస్తున్నారు విలబడి చూశాడు. ఇంకా చీకటి పోలేదు. దీకట్లో గుర్తొస్తాడం లేదు. వచ్చే మనిషికి కాళ్ళకు చెప్పులు లేవు. చేతిలో కర్ర ఉంది. ఎవరబ్బా రామయ్య అలాగే నిలబడ్డాడు.

రామయ్యనోట్లో: రామయన్నా, రాఘవయ్య నాకిరో రొప్పుతున్నాడు. నోట మాట రావడంలేదు. ఏందిరా పిచ్చి నన్నాసీ! నుచ్చేదీ నుచ్చెలిగించు" అన్నాడు రామయ్య. రాఘవయ్యకు గుండె దడ ఇంకా తగ్గలేదు.

"రామయ్యనోట్లో, శవం....'అన్నాడు రాఘవయ్య. శవం అనే మాటినేసరికి రామయ్య గుండెలు దిగజారి పోయినాయి. కానీపటికి ధైర్యం తెచ్చుకుని గుండెలు నిగిబట్టుకుని "ఏడరా అదిశ అ దేం దో రే" అన్నాడు రామయ్య.

రాఘవయ్యకు సాలి ఇంకా పూర్తిగా తగ్గి పోలేదు 'ఆ' అన్నాడు రాఘవయ్య. రామయ్య తెల్కడో తెలియలేదు, రాఘవయ్య చిత్తిర చూపులు చూస్తూనే ఉన్నాడు నెమ్మదిగా. అక్కడంతా నెమ్మదే అన్నాడు రాఘవయ్య "ఏడరా అది సరిగ్గా సెప్పాళా" అని గదుమాయించాడు రామయ్య. "అవ, నెలయేటికాడ" అన్నాడు రాఘవయ్య.

ఊరికి మూడు నాలుగు ఫర్లాంగుల దూరంలో ఒక నెలయేరు ఉంది. అది పేరుకి నెలయేరే కాని పెద్ద లోతైన కాలవ. వాలా వంబరలు తరిగి పడిగా ప్రవహించడంవల్ల ఎప్పుడూ నీరు రాయంతా వరాలు మరిగినప్పుడు ఉప్పొంగుతూ పొంగి పొరలుతూ ఉండడంవల్ల దాని ఒడ్డూ వాళ్లంతా నెలయేరు రాయిమీద పోలం నెలయేటి పనిలో ఒక అవస్థలోను దూరంలో ఉంది.

"పోదాం పా నేనూ మీతో ఆడేలో" అన్నాడు రామయ్య. రామయ్య నెదురు బెదురుగానే మెండుకు సాగాడు. రామయ్య అడుగు వెనకాలే నడుస్తున్నాడు. తెల్లవారే మారినలు కనిపిస్తున్నాయి "రామయ్యన్నా! ఇంకెవరినన్నా రోడ్డు కిస్కారి" అన్నాడు రామయ్య సరే నన్నాడు రామయ్య.

రామయ్య, రామయ్య నెమ్మదిగా ముగుసూ నెలయేటికాడి పల్లాలు రామయ్య ముందడుగెయ్యడానికి కొంచెం జంకాడు రామయ్య ముందు నడిచాడు అప్పటికి నెలయేటి రేవులో కర్రంలో మునిగి ఉన్న కొంచం కనపడింది "అమ్మా! కోనంతం"రా అన్నాడు రామయ్య "ఆ" అన్నాడు బక్కచిక్కిన రాఘవయ్య రామయ్య రామయ్య తిప్పుగా కోదండం దేరిలో ఒక కట్టుబాగా ఉన్నది ముందు వెనక్కి తిరిగి ఇవ్వాళ్టికి చేరాడు విషయం అందరికీ తెలియ చెప్పడమన్న ఉద్దేశ్యంతో.

నిమిషంలో ఊరంతా పాకిపోయింది కోదండం వస్తాడు. కాని అసలు మరణానికి కారణం ఎవరికీ తెలియదు.

ఊళ్ళో పెద్దలంతా పోగయ్యారు. పెద్దవాళ్ళు పంపిన రిపోర్టుల నుసరించి పోలీసులుకూడా వచ్చి దిగారు. శవ పంచనామా జరిగింది కత్తిలో పొడిచి చంపినట్టే అవాలాలు కనిపిస్తున్నాయి. రావలసిన విషయాన్నంతా భోగట్టా చేసుకుని పోలీసులు వచ్చినదారానే వెళ్ళిపోయారు.

పెద్దలంతా ఆలోచించారు. కోదండానికి ఎవరితోనూ శత్రుత్వం లేదు. మరెవరు చంపి ఉంటారబ్బా! అని ఆలోచనలో పడ్డారంతా. ఏ కొసకీ తెలియదు ఎవరికీ వాళ్లు వెళ్ళిపోయారు.

సాయంకాలం రామయ్య రామయ్య ఇంటికి వచ్చాడు కోదండం వాపును గురించి



ఆలోచించడానికి రామయ్యతో విషయం తెల్పింది. అది రామయ్యతో చెప్పాలి మరి.

కోదండం రామయ్యకు స్నేహితుడే కాకుండా దగ్గర బంధువుకూడా. అందుకనే అతని స్వవిషయాలు కొన్ని రాఘవయ్యకు బాగా తెలుసు.

రామయ్య, రామయ్య రహస్యాలోచన సాగిపోతూ "కోదండం పెళ్లాం వచ్చిపోయి ఎంతకాలమైందిరా" అన్నాడు రామయ్య రామయ్య బుర గోక్కున్నాడు, "ఆర్నెల్లు కానట్లర్లా అన్నాడు అది సరేకాని రామయ్య నోవ్. నేనొ సంగతి చెబుతా వింటావా?" అని అడిగాడు రామయ్య. "సెప్పొళా!" అన్నాడు రామయ్య కొంచెం బిగ్గరగా.

రాఘవయ్యకు, రామయ్య" కొంచెం దగ్గరగా జరిగాడు. అవతలి ఊరిలో శంకరం ఉన్నాడు చూశా. వాడికీ, కోదండానికీ పడదరాం పెళ్లాం సచ్చిపోవానికక్కడా కారణం ఆ దే నంట" అన్నాడు రాఘవయ్య, రామయ్య ఊ కొట్టాడు.

సెలయేటి కవతలి వైపున నాలు గైదు ఫర్లాంగుల్లో మరో ఊరు ఉంది. అటు శంకరానికీ, ఈ వూళ్ళో కోదండానికీ మొదట్లో బాగా స్నేహంగా ఉండేది. శంకరం కోదండానికి తంబె కొంచెం బలమైన మనిషి. ఈ రిద్దరి పొలాలు దగ్గర దగ్గరే. ఇద్దరూ కలిసి మెలిసి ఉండేవాళ్ళు. పొలాలు పంచల్లో నే కావడంవల్ల ప్రతిపని కలిసి కట్టుగా ఉండి చేసుకునేవాళ్ళు. ఇద్దరికీ మధ్య స్నేహం బాగా బలిసిపోయింది. ఒకరి రహస్యాలు మరొకరికి చెప్పుకొనేవాళ్ళు.

శంకరానికి మేనత్తకూతురొకటున్నది. శంకరం ఆ విషయం కోదండానికి చెప్పాడు. ఆమె తక్కువ చుక్కని. తనామెని పెళ్ళి చేసుకో బోతున్నానని కూడా చెప్పాడు. శంకరం ఓ రోజున కోదండాన్ని తన మేనత్త గారింటికి తీసుకెళ్లాడు కూడా. కోదండం అప్పుడే సీతని మొదటి సారిగా చూశాడు మిత్రునితోపాటు వెళ్ళి.

కోదండం మనస్సు సీతమీదికి మళ్ళింది. ఆమె సౌందర్యాన్నిచూసి కోదండం ముగ్ధుడైపోయాడు. ఆ మోహంలో శంకరాన్ని కూడా మర్చిపోయాడు కోదండం. తను శంకరానికి చెయ్యబోయే అన్యాయాన్ని గురించి కూడా ఆలోచించలే దతను.

కోదండం మరుసటిరోజునే సీత యింటికి కబురు చేయించాడు. తను సీతను పెళ్ళిచేసుకోవాలని కోరుకున్నట్లు. ఈ సంగతి మాత్రం శంకరానికి తెలియనివ్వలేదు. కోదండం శంకరంకంటె బాగా ఆస్తిపరుడు అందువేత సీత తల్లిదండ్రులు సీతను కోదండాని కియ్యడానికి సిద్ధపడుకున్నారు. సీత వ్యతిరేకించినా లాభం లేకపోయింది

సీత పెళ్లి కోదండంతో జరిగిపోయింది సీత అత్తవారింటికి వెళ్ళిపోయింది. ఈ సంగతి శంకరానికి తెలిసింది కాని ఏం చెయ్యగలడు తన సీత తనకు కాకుండా పోయింది. కోదండంమీద పగతీర్చుకుని సీతను కష్టపెట్టడం శంకరానికి క